

జైనూర్: పవర్‌హౌస్ కాలోనిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు



రెబ్బెనలో కోవ లక్ష్మికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి
- గ్రామాల్లో కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం



ఆసిఫాబాద్: ట్రాన్స్‌పోర్ట్ యజమాని ఎస్‌కే షకీల్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరిగెల నాగేశ్వర్‌రావు

వాంకిడి,నవంబర్ 14: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యపడిందని ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మంగళ వారం మండలంలోని సవాతి, బండాకసా, దాబా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, ఎమ్యెల్యే ఆత్రం సక్కుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన కోవ లక్ష్మికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు వీర తిలకందిద్ది స్వాగతం పలికారు. సవాతి గ్రామంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికు గుస్సాడీ ఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో ఘనం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 60 ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ ప్రస్తుతం,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయన్నారు. ఆదివాసీ గ్రామాల కు రహదారి,వైద్యం,శుద్ధజలం సరఫరా వంటి మౌలిక వసతులను కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఆమె ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ జబోరే పెంటయ్య,సవాతి సర్పంచ్ దేవ్‌రావు, వాంకిడి సర్పంచ్ బండే తుకారం, ఖమాన ఎంపీటీసీ హివ్రే ప్రవీణ్, బంబార సర్పంచ్ సయ్యాద్ అయూబ్,ఉప సర్పంచ్ భీంరావ్,ప్రజాప్రతినిధులు, నాయకులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**● రెబ్బెనలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 14: మండల కేంద్రంలోని పలు కాలనీలు, వార్డులలో మం గళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపిస్తే మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గెలిస్తే చేసే పథకాల గురించి ప్రజలకు వివరించి కోవలక్ష్మిని భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెసరి మధునయ్య, కోఆప్షన్‌మెంబర్ జౌరోద్దీన్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు రాపర్తి అశోక్, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, వార్డుసభ్యులు దుర్గం భరద్వాజ్, చంద్రకళ, హన్మంతు, నాయకులు బోమ్మినేని శ్రీధర్, వస్రంనాయక్, మన్యం పద్మ, దుర్గం రాజేశ్, రామడుగుల శంకర్, ఉబెదుల్లా, నర్సింహులు, అప్పు లతో పాటు పలువురు ఉన్నారు.

**● కోవ లక్ష్మిని గెలిపించాలి**

జైనూర్ నవంబర్ 14: సీఎం కేసీఆర్ హయాంలో పేద ప్రజల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం నాడు చేయని అభివృద్ధి సంక్షేమాన్ని పదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెస్రం పార్వతీ లక్ష్మన్ అన్నారు. జైనూర్‌లోని పవర్ హౌస్‌కాలనీ, బాలాజీనగర్, శివాజీ నగర్ తదితర వాడల్లో మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఏస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్వరూప, అనక కళా బాయి, కుమ్ర మాన్కుబాయి, మారప రాంబాయి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**● కోవలక్ష్మిని గెలిపించాలి**

ఆసిఫాబాద్,నవంబర్14: బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు ప్రజలను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ కోదండ రామలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. రామలయం వద్ద దాదాపుగా రూ. 50 లక్షలతో కల్యాణ మండపం కట్టామన్నారు. అంతే కాకుండా బీఆర్ఎస్ హయాంలోనే ప్రతి వాడకు సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించామని పేర్కొన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మికి మద్దతు పలుకాలని కోరారు. కాంగ్రెస్,బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.అవినీతి సంపదతో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసి గెలువచ్చనే ధీమాలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి శ్యాంనాయక్‌కు ఓటు వేస్తే మన ప్రాంతాన్ని దొచుకుంటారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్,సింగిల్ విండో చైర్మన్ అలీబిన్‌హైమద్,నాయకులు చిలుకురి రవి,పర్రె గిరిదర్, భీంరావ్, ఖాసీం, ఇర్ఫాన్, సాయిలు, వెంకన్న, పెంటయ్య, ప్రహ్లద్, అన్సార్, జాకీర్, రమేశ్ తదితరులున్నారు.

**● అన్నివర్గాల మద్దతు..**

అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కు లభిస్తోందని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం రాజీవ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పోర్టర్ షకీల్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల వ్యాపార వేత్తలు ముందు చూపుతో బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్సార్,అచ్చుత్‌రావు, అబ్దుల్లా, నిసార్, కృష్ణ, నరేందర్, జమీల్, షబ్బీర్, ఆహ్మద్, అమన్, తన్ను, ఇస్మాయిల్, ప్రహ్లద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ టౌన్ : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మయ్య మాదిగ

**● బీఆర్ఎస్ కే మా పూర్తి మద్దతు..**

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 14 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మన ధర్మయ్య మాదిగ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో మాదిగలు,మాదిగ ఉప కులాల వారికి అన్ని రంగాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవితో పాటు ఎస్సీ సంక్షేమ ఫలాల్లో కూడా మా మాదిగలకే ప్రాధాన్యతకల్పిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తూ కపట నాటకాలు ఆడుతున్నాయని ఎద్దేవా చేశారు. 2014లోనే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడిచినా హామీ హామీ గానే నిలిచిపోయిందని, ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాయమాటలు చెబుతూ మాదిగలను మరోసారి మోసం చేయడానికి బీజేపీ నాయకులు కుట్రలు చేస్తోదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శనిగారపు మల్లేశ్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఎగురపు నాగేశ్ మాదిగ, వాంకిడి మండల నాయకులు సురేశ్ మాదిగ, ప్రవీణ్‌పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం.**

లింగాపూర్, నవంబర్ 14 మండలంలోని ముల్‌ధార, నాగుగూడ, మారుగూడ, గోండుగూడ, నాయకపుగూడ తదితర గ్రామాల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గోడ ప్రతులు, మ్యానిఫెస్టో కరపత్రాలు ఇంటింటా పంచుతూ రానున్న ఎన్నికల్లో కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అడె సరిత, వైస్ ఎంపీపీ అడె ఆత్మరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగీత, సర్పంచ్‌లు చిరంజీవి, మంగీబాయి, మాజీ ఎంపీటీసీ గౌరీ బాయి, రైతు బంధు మండలాధ్యక్షుడు రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**● కోవ లక్ష్మిని గెలిపించాలి**

రెబ్బెన, నవంబర్ 14 : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని కార్మికులు, కార్మిక కుటుంబాలు భారీ మోజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు కోరారు. రెబ్బెన మండలంలోని గోలేటిటౌన్‌షిప్ కార్మిక కాలనీల్లో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, మాజీ ఉపాధ్యక్షుడు నల్లగొండ సదాశివ్, జీఎం కమిటీ మెంబర్ మాంతు సమ్మయ్య, వార్డు సభ్యులు సిరికొండ శంకర్, పట్టణ మాజీ అధ్యక్షుడు దాసరి సాంబగౌడ్, నాయకులు బొంగు వెంకటేశ్, హనుమండ్ల సత్యనారాయణ, మోరే సత్యనారాయణ, దుంపల బాపు, కైత స్వామి, ధర్మోజి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు పీటీజీ విద్యార్థి ఎంపిక

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 14: జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులం విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారు. బేస్‌బాల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మనోరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీటీజీ గురుకులం విద్యార్థి కృష్ణ తేజ మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని గురుకులం ప్రిన్సిపాల్ సురేశ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21 నుంచి పంజాబ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పీడీ సారంగపాణి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ బాబుతో కలిసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జేవీపీ సుజాత, అధ్యాపకులు సత్యనారాయణ, ఓంకార్ కృష్ణ, శ్రీను, ఆనంద్‌రావు, కార్తిక్, మాన్కు, మనోహర్, నరేశ్, చద్రశేఖర్, శాలిని, స్వరూప తదితరులు అభినందించారు.

## ఘనంగా సహకార దినోత్సవం

- ఆయా గ్రామాల్లో జెండాను ఆవిష్కరించిన చైర్మన్లు, డైరెక్టర్లు
- నేటి నుంచి వారం పాటు వారోత్సవాలు

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 14: సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పీఏసీఎస్ చైర్మన్ అలిబిన్ అహ్మద్, వైస్ చైర్మన్ రుకుం ప్రహ్లాద్‌తో కలిసి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాంపెల్లి విజయ లక్ష్మి, దుర్గం దావు, జైనేని దేవన్న, గాజుల చంద్రశేఖర్, డీసీవో జూనియర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎడీసీసీ బ్యాంక్ సూపర్‌వేజర్ అజ్మెర రాజేందర్, సీఈవో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

**● రైతులందరికీ రుణాలు అందిస్తాం**

తిర్యాణి, నవంబర్14 : సహకార బ్యాంకుల ద్వారా అర్హులైన రైతులందరికీ రుణాలు అందిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పాలకవర్గాల సహకారంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సహకార బ్యాంకులు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చితే తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే ఈ ఘనత సాధించామని తెలిపారు. వచ్చే ఖరీఫ్‌కు మండలంలోని రైతుల గడపగడపకూ వెళ్లి రుణాలు అందిస్తామని వెల్లడించారు. దేశంలో సహకార సంస్థలతో రైతులకు అనేక లాభాలు చేకూరుతున్నాయన్నారు. సంస్థ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, రైతులకు ఉపయోగపడే పథకాలు,కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,సీఈవో బిజ్జిరావు, పవన్ నంద, ఆయా గ్రామాల్లోని డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**● సహకార బ్యాంకులో లావాదేవీలు పెంచాలి**

జైనూర్,నవంబర్ 14: మండలంలోని సహకార బ్యాంకులో లావాదేవీలను పెంచాలని సీఈవో జనార్ధన్ కోరారు. సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని సహకార బ్యాంకు ఆవరణలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఖరీఫ్‌కు మండలంలోని అర్హులైన రైతులందరికీ సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి సకాలంలో చెల్లించి బ్యాంకర్లకు సహకరించాలని కోరారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి వచ్చే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఆయా గ్రామాల్లోని రైతులు తదితరులు పాల్గొన్నారు.